## హిందువాహిని ఆధ్వర్యంలో ఛత్రపతి

# శివాజీ జయంతి







**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 19:–** హిందు వాహిని ఆధ్వర్యంలో బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని హిందూ వాహిని దిమ్మే వద్ద చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పూజా నిర్వహించారు. అనంతరం ముఖ్యఅతిథి శ్రీధర్ జి మాట్లాడుతూ 500 ఏళ్ల నాడు ఆ మరాఠా యోధుడు హిందూ సామ్రాజ్యాన్ని ఏ విధంగా కాపాడాడు తన సైనికులకు ఎటువంటి శిక్షణను ఇచ్చారనీ పెద్దపెద్ద గెరిల్లా ఎలా చేయాలి విదేశీ ముష్కరముకల్ని ఎలా తిప్పి కొట్టాలి హిందూ సమాజాన్ని ఎలా సంఘటితం చేయాలి చత్రపతి శివాజీ నుంచి మనం ఎలా ప్రేరణ పొందాలి అనే విషయాలపై ప్రసంగించారు. కార్యక్రమంలో హిందూ వాహిని జిల్లా అధ్యక్షుడు పెద్దబోయిన రామకృష్ణ, నగర హిందూ వాహిని నాయకులు కార్యకర్తలు మధు, శివ, జగన్ ,అజయ్, నాగరాజు, బిజెపి నాయకులతో పాటు ఇతర పార్టీల నాయకులు హిందూ శక్తిని చూపించారు. సుమారు 500 మంది కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించి దేశభక్తిని హిందూ శక్తిని చాటుకుని మేమంతా శివాజీ వారసులమంటూ హిందు వాహిని కార్యకర్తలు నినాదాలు చేశారు.




2



నవభూమి
నల్లగొండ
అనుబంధం
20 ఫిబ్రవరి,2025 గురువారం పేజీలు:3
www.epaper.navabhoomi.in

## ప్రజా సంక్షేమాన్ని

# మరిచిన కేంద్ర బడ్జెట్

- అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇచ్చేలా పున సమీక్షించాలి
- సీపీఎం ఆధ్వర్యంలో నిరసన



**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 19:–** కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ సంక్షేమాన్నీ పూర్తిగా విస్మరించిందని, అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇచ్చేలా బడ్జెట్ పున సమీక్షించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. కేంద్ర కమిటీ మేరకు సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తమకు అనుకూలంగా ఉన్న మద్దతు ఇచ్చిన బీహార్, ఆంధ్రప్రదేశ రాష్ట్రాలకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చారని విమర్శించారు. తెలంగాణకు తీరని అన్యాయం చేశారని బడ్జెట్లో తెలంగాణకు నిధులు కేటాయించకపోవడం దారుణం అన్నారు. ప్రధానంగా వ్యవసాయ విద్య, వైద్య, కార్మిక రంగాలకు తీవ్ర నిర్లక్ష్యం చేశారని దీనివలన భవిష్యత్తులో ఈ రంగాలలో ఆధారపడిన వారు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజల సంక్షేమం కోసం బడ్జెట్లో అధిక నిధులు కేటాయించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ పేద ప్రజలపై బారాలు మోపే విధంగా బడ్జెట్ ఉందని ఆరోపించారు. కేంద్ర బడ్జెట్ పై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, జిల్లా నాయకులు రవినాయక్ డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, పాదూరి శశిధర్రెడ్డి, వినొద్ నాయక్, రొండి శ్రీను, ఆయూబ్, నాయకులు రాంరెడ్డి, కోటిరెడ్డి, దేశిరం నాయక్, ఉర్మిల, దయనంద్, కోన్రెడ్డి వెంకట్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మట్టారెడ్డి,రామారావు, శ్రీనివాస్రెడ్డి పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌కు రైతుల ఉసురు తప్పదు

2

## శ్రీశైలం బయలుదేరిన శివ స్వాములు

### ఇరుముడులు కట్టుకొని శ్రీశైలం యాత్ర బయలుదేరుతున్న శివ స్వాములు







**భూదాన్‌పోచంపల్లి నవభూమి** భూదాన్ పోచంపల్లి ఫిబ్రవరి పురపాలక కేంద్రంలో బుధవారం స్థానిక బుగ్గ రామన్న స్వామి దేవాలయంలో శివ గురుస్వామి పుడత కృష్ణ ఆధ్వర్యంలో 22 మంది శివ స్వాములు స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి సర్వాభిషేకాలు చేసి ఇరుముల్లు కట్టుకొని శ్రీశైల యాత్రకు బయలుదేరారు. కాగా ఈ సందర్భంగా స్థానిక వైస్ చైర్మన్ బాతక లింగ స్వామి యాదవ్ ,కౌన్సిలర్ భోగభావనమతి విష్ణు ఈ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు పాల్గొన్నారు .అనంతరం భక్తులందరికీ మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి. ఇరుముడులు ఎత్తుకొని శ్రీశైల యాత్రకు బయలుదేరారు .ఈ కార్యక్రమంలోకార్యక్రమంలో ఆలయ చైర్మన్ కుడికాల బిక్షపతి, శివ స్వాములు పగడాల రమేష్, చిక్క అశోక్, బత్కశంకర్ యాదవ్, ,కొంక లక్ష్మీనారాయణ, కనతల రణధీర్ రెడ్డి, కృష్ణవేణి, మచ్చ బాల మల్లేష్, బొమ్మ రవి, కేసారం మహేష్, మీసాల నరేష్, చింతల ప్రవీణ్, దేవరాయ రవి ,బిజిలి శివశంకర్, పూడత శివ, తంగిళ్ళ మహేష్ ,పోతగల లింగస్వామి, పోతగల మహేష్ ,తమ వీరేశం, మిరియాల దామోదర్, నవీన్, చింటూ, తదితరులు పాల్గొన్నారు.

## 25 రోజులు మృత్యువుతో పోరాడి...

**హుజూర్‌నగర్-నవభూమి :** రోడ్డుప్రమాదంలో గాయపడి 25రోజులుగా మృత్యువుతో పోరాడిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కన్నుమూశాడు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ ఎస్ఐ ముత్తయ్య తెలిపిన వివరాలిలా ఉన్నాయి. హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన మక్కెన శ్రీనికేతన్(24) తాత కట్టా భాస్కర్‌రావు మృతి చెందడంతో జనవరి 24న సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలం శ్రీనివాసపురం గ్రామానికి అమ్మమ్మ వద్దకు వచ్చారు. అదేరోజు సాయంత్రం గ్రామానికి చెందిన ఒక వ్యక్తితో కారులో పక్క గ్రామానికి వెళ్లి వస్తుండగా కారు అదుపు తప్పి పల్టీలు కొట్టి పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ప్రమాదంలో ఎడమవైపున కూర్చున్న శ్రీనివాసరావుకు గాయాలు కాగా, కారు నడుపుతున్న మక్కెన శ్రీనికేతన్ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వారిని హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి,, అక్కడినుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో చికిత్సపొందుతూ మంగళవారం శ్రీనికేతన్ మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. శ్రీనికేతన్ కొన్నాళ్లు అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేశాడు. హైదరాబాద్‌లో పనిచేయాలనే ఉద్దేశ్యంతో ఇక్కడికి వచ్చి పనిచేస్తున్నారు. సుమారు 25రోజుల పాటు మృత్యువుతో పోరాడి మృతి చెం దాడు. నెలరోజుల వ్యవధిలోనే తాత భాస్కర్‌రావు, మనవడు శ్రీనికేతన్ మృతి చెందడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదచాయలు అలుముకున్నాయి.

### చదువులకు ఆటంకం కలగకుండా ఋతుక్రమంలో

# పౌష్టికాహారం తీసుకోవాలి






**మిర్యాలగూడ నవభూమి, ఫిబ్రవరి 19:-** విద్యార్థినిలు చదువులకు ఆటంకం కలగకుండా రుతు క్రమంలో ఆరోగ్య నియమాలు పాటించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో- బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా, కిశోర బాలికలకు ఋతుక్రమంపై అవగాహన సదస్సు బుధవారం మిర్యాలగూడ రైతు వేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ త్రిపాఠి మాట్లాడుతూ, కిశోర బాలికలకు, బాలికలు ఋతుక్రమం సమయంలో పాటించవలసిన జాగ్రత్తలు, ఆహార నియమాలు, వ్యక్తిగత పరిశుభ్రత గురించి, ఋతుక్రమ సమస్యలు వారు ఎంచుకున్న లక్ష్యాలకు ఆటంకం కలిగించకుండా ఉండాలంటే, తగిన పౌష్టికాహారం తీసుకోవాలని చెప్పారు. ఆడవారి ఆరోగ్యానికి ఋతుక్రమం ముఖ్యమని ఆమె అన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే ఎదుగుదల సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. గంటల తరబడి ప్యాడ్లు ఉండటం వల్ల సర్వైవల్ క్యాన్సర్ ప్రమాదం ఉంటుందని, రీ యూసేబుల్ ప్యాడ్ వినియోగించాలని కోరారు. జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ అధికారిణి కృష్ణవేణి మాట్లాడుతూ బాలికలకు సమాజంలో సమస్యలు ఎదురైనప్పుడు, ధైర్యంగా ఎదుర్కోవాలని, ఒక లక్ష్యంను ఏర్పాటు చేసుకోవాలని, వారి భవిష్యత్తును బంగారు బాటగా మలచుకోవాలని వివరించారు. అదేవిధంగా కార్యక్రమంలో గుడ్ యూనివర్స్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు తబసుమ్ బాలికలకు అవగాహన కల్పించి రీ యూజబుల్ ప్యాడ్స్ అందజేశారు.కార్యక్రమంలో బిఆర్బి కో ఆర్డినేటర్ హరిత, మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్.హరిబాబు, ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మ, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఎస్.గీతావాణి, వేములపల్లి పిహెచ్సి డాక్టర్ సుచరిత, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, సఖి లీగల్ కౌన్సిలర్ గీత, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్, జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల విద్యార్థినులు, టీచర్స్ పాల్గొన్నారు.






# కాంగ్రెస్‌కు రైతుల ఉసురు తప్పదు

**సూర్యాపేట-నవభూమి:** రెండు పంటలకు సమృద్ధిగా కేసీఆర్ నీళ్లిస్తే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రం పంటలు ఎండుతున్నాయని, కాంగ్రెసకు రైతుల ఉసురు తప్పదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. దురాజ్‌పల్లిలోని లింగమంతుల స్వామి జాతరను పురస్కరించుకుని మంగళవారం ఆమె బోనం ఎత్తుకుని మెట్లమార్గంలో గుట్టపైకి వచ్చి సౌడమ్మ తల్లికి సమర్పించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ అభివృద్ధి పాలన సాగిస్తే ప్రస్తుత సీఎం రేవంతరెడ్డి ఢిల్లీకి వెళ్లడం.. లేదంటే కేసీఆర్‌ను తిట్టడం మినహా ఏమీచేయడం లేదన్నారు. మహిళా సంక్షేమంపై ఒక్కసారి కూడా సీఎం సమీక్ష చేయలేదన్నారు. మహిళలపై క్రైం రేటు 20శాతం పెరిగిందని, మతకల్లోలాలు పెరిగాయన్నారు. గందరగోళం సృష్టించి బీసీ జనాభా లెక్కలు తక్కువగా చూపిస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరం నీళ్లు సూర్యాపేట జిల్లా వరకు తెచ్చిన ఘనత బీఆర్ఎసకే దక్కిందన్నారు. ఎస్సారెస్పీ స్టేజీ -2లో కేసీఆర్ హయాంలో రెండు పంటలకు నీళ్లిచ్చామని, ఇప్పుడు ఎందుకు నీళ్లివ్వడంలేదో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. లోక్‌సభలో తెలంగాణ ప్రకటించిన నేటి రోజు లింగమంతులస్వామి జాతరకు రావడం సంతోషంగా ఉందన్నారు. సమావేశంలో రాజ్యసభ మాజీ సభ్యుడు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిశోర్‌కుమార్, బొల్లం మల్లయ్యయాదవ్, కంచర్ల భూపాల్‌రెడ్డి, పాల్గొన్నారు.బీఆర్ఎస్ హయాంలోనే పెద్దగట్టు అభివృద్ధి: ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ బీఆర్ఎస్ హయాంలోనే పెద్దగట్టు శ్రీలింగమంతులస్వామి ఆలయ అభివృద్ధి జరిగిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాసయాదవ్ అన్నారు. మంగళవారం పెద్దగట్టు జాతరకు హాజరై ప్రత్యేకపూజల్లో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడారు. పెద్దగట్టు అభివృద్ధికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.కోట్ల నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. జాతరకు రూ.5కోట్లు కేటాయించామని చెబుతున్న ప్రభుత్వం ఆ నిధులతో ఏ పనులు చేశారో నేటికీ తెలపకుండా పక్కదారి పట్టిస్తోందన్నారు.



## ఘనంగా శివాజీ జయంతి ఉత్సవాలు

### శివాజీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న యువజన సంఘ సభ్యులు



**భూదాన్‌పోచంపల్లి నవభూమి** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో బుధవారం శివాజీ మహారాజ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా నగర పురవీధుల గుండా భారీ ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం స్థానిక ఆసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమంలో నాయకులు సీత చక్రపాణి, చిక్క కృష్ణ, దబ్బీకార్ సాహెబ్ ,మేకల చొక్కా రెడ్డి ఉత్సవ కమిటీ సహాయ కార్యదర్శి గొలనుకొండ ప్రభాకర్, ప్రచార కార్యదర్శి బేతి నిఖిల్, కార్యవర్గ సభ్యులు ఆడేపు అరవింద్ నేత,రజినీకాంత్ వంగూరి సిద్దు, పొట్టబత్తిని సాయినాథ్,సీతా మణికంఠ,గొట్టిముక్కల నరేందర్., మూట పురం రవి ,గంగాపురం శ్రావణ్, బడుగు శ్రీకాంత్, మల్లేష్ , పాల్గొన్నారు

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి







**కోదాడ ఫిబ్రవరి 19(నవభూమి ప్రతినిధి)** పట్టణంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శోభాయాత్ర బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఛత్రపతి శివాజీ చిత్రపటాలతో పట్టణంలో నాగుబండి రామ్మూర్తి నగర్ నుంచి ఖమ్మం క్రాస్ రోడ్ వరకు భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని బస్టాండ్ వద్ద ఉన్న ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ శివాజీ ధైర్యం వీరోచిత పోరాటం త్యాగాన్ని భారత జాతి మరువదని ఆయన స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకొని ఆయన చూపిన బాటలో నడవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ పట్టణ అధ్యక్షులు బసవోజు విజయ్,రచ్చ సతీష్, గణేష్ యాద నవీన్,తడక మల్ల ఉదయ్, రౌతు కళ్యాణ్, శ్రీహరి,వంశీకృష్ణ, అశోక్, గణేష్, కాళీ,బిజెపి నాయకులు కనగాల నారాయణ, నూనె సులోచన, బొలిశెట్టి కృష్ణయ్య, అక్కిరాజు యశ్వంత్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు..

## కూతురు జన్మదినం..తండ్రి తహసీల్దార్ రక్తదానం

### పండ్ల పంపిణీ






**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 19:-** లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మిర్యాలగూడ తహసిల్దార్ ఎన్.హరిబాబు రెండవ కూతురు స్నికిత పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ తహసీల్దార్ హరిబాబు రెండు యూనిట్ల రక్తం దానం చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఉన్నటువంటి ఇన్ పేషెంట్లకు అరటి పండ్లు కమలాలు దానిమ్మ పండ్లు పంపిణీ చేశారు. అలాగే రెండు యూనిట్ల రక్తాన్ని రక్తదానం చేశారు. కార్యక్రమంలో మిర్యాలగూడ, దామరచర్ల, మాడ్గులపల్లి తహసిల్దార్లు ఎన్.హరిబాబు, జవహర్ లాల్, సురేష్ కుమార్, ఎంఈఓ బాలాజీనాయక్, ఆర్ఐలు రామకృష్ణ సత్యనారాయణ సతీష్, లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ అధ్యక్షులు యనగండ్ల లింగయ్య ట్రెజరర్ బియం.నాయుడు లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు పరమేష్, భాస్కర క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ ఏచూరి మురహరి భాగ్యలక్ష్మి దంపతులు, లయన్ లీడర్స్ సింగు రాంబాబు, గట్టు వెంకటేశ్వర్లు, సామ శ్రీనివాస్, ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ సమరథ్, డాక్టర్ల బృందం, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## మిర్యాలగూడలో రైతు భరోసా ఫిర్యాదుల కేంద్రం ఏర్పాటు

### ఎంఎఓ సైదానాయక్

**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 19:-** మిర్యాలగూడ మండలంలోని రైతుల కోసం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోనీ రైతువేదికలో రైతు భరోసా ఫిర్యాదుల కేంద్రం ఏర్పాటు చేశామని మండల వ్యవసాయ అధికారి డి. సైదానాయక్ బుధవారం తెలిపారు. రైతులు రైతు భరోసా పథకంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే ఫిర్యాదు కేంద్రంలో దరఖాస్తు చేసుకోగలరని మిర్యాలగూడ సైదానాయక్ కోరారు. కార్యక్రమంలో ఏఈఓ రమ్య, షఫీ, రమేష్ పాల్గొన్నారు




## రానున్న వేసవిలో గ్రామాల్లో, పట్టణంలో తాగు నీటి ఇబ్బందులు రాకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ త్రిపాఠి



**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 19:-** రానున్న వేసవిలో గ్రామాల్లో, పట్టణంలో తాగు నీటి సరఫరా ఇబ్బందులు లేకుండా చూడాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ కోరారు. బుధవారం మండల పరిషత్తు కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, మున్సిపల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో తాగు నీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారు. బోర్లు ఎండిపోయి ఉంటే వ్యవసాయ బావులు అద్దెపై తీసుకుని సరఫరా చేయాలని కోరారు. మిర్యాలగూడ మండలంలో 18,000 ఇళ్లకు మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లు ఉన్నాయని 58లక్షల లీటర్ల నీటిని సరఫరా చేస్తున్నామని ఎంపీడీఓ ఎం. శేషగిరిశర్మ తెలిపారు. ఇప్పటివరకు ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు. అందులో అన్ని గ్రామాలకు పైప్ లైన్ ద్వారా రక్షిత మంచినీరు అందించాలని తెలిపారు. బోరు వెల్స్ కొరకు పైప్ లైన్ మొదలగు మరమ్మతుల కొరకు గ్రామపంచాయతీ నిధులను ఉపయోగించాలని కోరారు. పెద్ద అవసరాలు ఉంటే తెలియజేస్తే ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని అంతరాయం లేకుండా మంచినీటి సరఫరా ప్రజలకు అందజేయాలని కలెక్టర్ త్రిపాఠి ఆదేశించారు. సమావేశంలో మిర్యాలగూడ మండల ప్రత్యేక అధికారి బి.దేవ్ సింగ్, తహసిల్దారు ఎన్. హరిబాబు, మండల ఆర్డబ్ల్యుఎస్ ఏఇఇ మౌనిక పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పాలనలోనే పెద్దగట్టు అభివృద్ధి



**సూర్యాపేట నవభూమి :** రాష్ట్రంలోనే రెండో అతిపెద్దదైన దురాజ్‌పల్లి లింగమంతులస్వామి (పెద్దగట్టు) జాతరకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వచ్చారు. మంగళవారం బోనం ఎత్తుకుని మెట్ల మార్గం గుండా వచ్చి చౌడమ్మకు సమర్పించారు. లింగమంతుల స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. బోనం ఎత్తుకుని వచ్చే క్రమంలో దగ్గరికి వచ్చిన భక్తులను ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. అనంతరం మీడియాతో ఆమె మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర బిల్లు లోకసభలో ఆమోదం పొందిన రోజున పెద్దగట్టు జాతరకు రావడం సంతోషంగా ఉందన్నారు.భక్తులు ప్రశాంత వాతావరణంలో జాతర జరుపుకోవాలని, లింగన్న ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. బీఆర్ఎస్ హయాంలో రూ.14 కోట్ల వెచ్చించి కనీవినీ ఎరుగని రీతిన పెద్దగట్టును అభివృద్ధి చేయడాన్ని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం రావడం వల్లే సూర్యాపేట జిల్లా అయ్యిందన్నారు. దాదాపు 50 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్, టీడీపీ ఏనాడూ సూర్యాపేటకు మెడికల్ కళాశాల కావాలన్న ఆలోచన చేయలేదని తెలిపారు. గతంలో తాము ఇక్కడ కళాశాల పెడుతామంటే పెట్టనీయకుండా చేశారని ఎన్ఆర్ఐలు కొందరు చెప్పుంటారని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో సూర్యాపేటకు ప్రభుత్వ మెడికల్ కాలేజీ వచ్చిందని తెలిపారు.ఇక్కడి ఎస్పీ ఆఫీసు చూస్తే ఉత్తర భారతదేశంలోని చిన్న చిన్న రాష్ట్రాల్లో సెక్రెటేరియట్లు కూడా ఇలా ఉండవన్నారు. పేదింటి బిడ్డలకు నాణ్యమైన విద్యను అందించేందుకు కేసీఆర్ 1,200 వసతి గృహాలు, వెయ్యికిపైగా జూనియర్ కళాశాలలు, 27 మహిళా డిగ్రీ కళాశాలలు అందుబాటులోకి తెచ్చారని గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి నీళ్లు తెచ్చి సూర్యాపేట జిల్లాను సస్యశ్యామలం చేసిన ఘనత కేసీఆర్‌దేనని తెలిపారు.